3. నా యఘము లన్నియు – నా తండ్రి క్షమియించు నీ యనుగ్రహముచే – నీ సుతుని కృతమున ॥నాలించు॥

4. నీ యాజ్ఞ లన్నియు – నేను జక్కఁగ సల్ప – నీ యందు నమ్మిక – నెగ డించు మనిశంబు ॥నాలించు॥

5. నీ సేవ నొనరింప – నిండుగ నిలలోన – నీ సేవకుని కిమ్ము – నీ శుద్ధాత్మను కృపచే ॥నాలించు॥

– పులిపాక జగన్నాథము

## 376 దైవసహాయము కొరకు ప్రార్థన

రా – నాధనామక్రియ (చాయ : యెహోవా భజన) తా–అట

దేవా సహాయము నిమ్మా – జీవంపు టూటలు ద్రావుట కిమ్మా ॥దేవా॥

1. గడియ గడియకు నెగసెఁ నమ్ము – లెంతో – వడిగా నాపై వచ్చె నరక బాణములు – ఎగతెగని శోధనములు నీవు – పడఁగొట్టి వేగమె –దృఢభక్తి నిమ్మా ॥దేవా॥

2. కోటాన కోటి కష్టములు – నాకు – మాటి మాటికి వచ్చె మరి నికృష్టములు – సాతాను సాధనములు – నేను – దాఁటి నీ రెక్కల – చాటున నుండ ॥దేవా॥

3. దారా పుత్రుల పైన భ్రమలు – నన్ను సారె సారెకు నీడ్చు లోక భాగ్యములు – ఘోరమగు నాత్మకములు – న – న్నీ రీతి భ్రమ పెట్టు ధారుణిలోన ॥దేవా॥

4. మా యావువుదినములు – చెట్టు – చాయవలెఁ దరుగుచు మంటి పాలౌను – చాలు నీ లోకంబు మేలు – మేము – పరలోకరాజ్యము – చేరుట మేలు ॥దేవా॥

5. మంచి మరణం బిమ్ము దేవ – మమ్ము – వచించు – సాతాను వల నుండి కావ నెంచి దూతల నంపినావ – మాకై – పంచగాయములొంద – ప్రభు వచ్చినావా ॥దేవా॥

–మిక్కిలి దేవసహాయము



## 377 క్రీస్తునందలి అభయము

రా – హుసేని తా–అట

నన్నుఁ గన్నయ్య రావె నా యేసు = నన్నుఁ గన్నయ్య రావె నా ప్రభువా॥నన్ను॥

1. ముందు నీ పాదారవిందము – లందు నిశ్చల భక్తి ప్రేమను = పొంది కగాఁ జేయ రావే నా – డెంద మానంద మనంతమై యుప్పొంగ ॥నన్ను॥

2. హద్దులేనట్టి దురాశల – నవివేకినై కూడి యాడితి = మొద్దులతో నింకఁ కూటమి – వద్దయ్య వద్దయ్య వద్దయ్య తండ్రి ॥నన్ను॥

3. కాలము పెక్కు గతించెను – గర్వాదు లెడఁదెగ వాయెను = ఈ లోక మాయ సుఖేచ్ఛలు – చాలును జాలును జాలు నోతండ్రి ॥నన్ను॥

4. దారుణ సంసార వారథి – దరిఁ జూపి ప్రోవ నీ కన్నను = కారణ గురువు లింకెవ్వరు – లేరయ్య లేరయ్య లేరయ్య తండ్రి ॥నన్ను॥

5. నా వంటి దుష్కరమ్మజీవినిఁ – కేవల మగు నీదు పేర్మిని = దీవించి రక్షింప నిప్పుడే – రావయ్య రావయ్య రావయ్య తండ్రి ॥నన్ను॥

–పురుషోత్తము చౌదరి

## 378 ఆదర్శ ప్రార్థనలు

రా – కమాసు (చాయ : ఇదుగో గొఱ్ఱెల కాపరి) తా–త్రిపుట

కఋణాపీఠము జేరరే – దేవుని కృపా – చరణ స్థలిని జేరరే = పరలోక జనకుని – వరములు లభియించు – తరుణమౌ ప్రార్థనలో కరములు జోడించి ॥కఋణా॥

1. హృదయ వేదననొందుచు – యాకోబు తన – మదిలో భయమున గుందుచు= వదల కుండగ ప్రభుని – పదములు సంధించి – సదయుని దీవెన ముదమున నొందిన ॥కఋణా॥

2. [1]కన్న ప్రేమను యిమ్మని – సోదరి హన్నా – విన్నవించగా దేవుని = అన్ని యెఱిగిన తండ్రి – హన్నాను దీవింప – వన్నె కెక్కిన కొడుకున్ – చెన్నుగా నొందిన ॥కఋణా॥

[1]కన్నతల్లి ప్రేమ.